# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక



**తిరుపతి నెల్లూరు**



శుక్రవారం మార్చి 1 2024 పేజీలు : 8


## శ్రీనివాసా.. గోవిందా..!

- కనుల పండువగా బ్రహ్మోత్సవాలు ప్రారంభం
- ధ్వజారోహణంతో వైభవంగా శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం
- పెద్దశేష వాహనంపై వైకుంఠ నాధుడు
- భక్తి పారవశ్యంతో పునీతులైన భక్తకోటి
- పుణ్యక్షేత్రంలో ఆధ్యాత్మిక శోభ
- బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు: జెఈవో వీరబ్రహ్మం

4



2



## సునీల్ కుమార్ లోకల్


- నోరు అదుపులోపెట్టుకోకపోతే ప్రజలే బుద్ధి చెబుతారు
- మీలాంటి టూరిస్టులు వస్తుంటారు పోతుంటారు
- నా మీద పోటీపడే అర్హత నీకు లేదు
- నువ్వు లోకలో నేను లోకలో రా తేల్చుకుందాం
- మేరీగా మురళి పై పాశిం సునీల్ కుమార్ ఫైర్
- ప్రజలే మీకు బుద్ధి చెబుతారు
- గెలిచేది మేమే అభివృద్ధి
- ఓటమి భయంతోనే దిగజారుడు వ్యాఖ్యలు

నువ్వు నాన్ లోకల్

సునీల్ కుమార్ ఎప్పుడు లోకల్ నా మీద పోటీపడే అర్హత నీకు లేదు నేను కష్టపడి పైకి వచ్చిన వాడిని పార్టీలు మారింది తల్లి లాంటి కాంగ్రెస్ పార్టీ ద్రోహం చేసింది నువ్వని నువ్వు లోకల్ నాన్ లోకల్ గురించి మాట్లాడే అర్హత లేదని, నువ్వు లోకలో నేను లోకలో రేపు ప్రజాక్షేత్రంలో ప్రజలే తేలుస్తారని ప్రజలే మీకు బుద్ధి చెబుతారని గెలిచేది తెలుగుదేశం ప్రభుత్వమేనని అభివృద్ధి జరిగిందంటే అది మా ప్రభుత్వంలోనని అని మీరు ఓటమి భయంతోనే దిగజారుడు వ్యాఖ్యలు చేస్తున్నారని ఇవి సరికావని నేను పుట్టింది పెరిగిందన్నారు.


## 2న నెల్లూరుకు... చంద్రబాబు రాక

- చంద్రబాబు రాకపై టీడీపీ ముఖ్యనేతల సమీక్ష
- వేమిరెడ్డితో పాటు వేలాది మంది టీడీపీలో చేరిక
- వైసీపీ అరాచకపాలనతో విసుగుచెందిన నాయకులు, ప్రజలు
- మాజీ మంత్రి, టీడీపీ సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ
- వీపీఆర్‌తో పాటు సభావేదికను పరిశీలించిన నారాయణ, అబ్దుల్ అజీజ్, కోటంరెడ్డి



3

## అయ్యో.. ఘోరం









- ఘోర రోడ్డు ప్రమాదం
- ఒకరి మృతి.. 9 మందికి తీవ్ర గాయాలు
- విధిరాత వెంటాడింది
- మృత్యువాత పడ్డ కూలీలు
- నేషనల్ హైవే రోడ్ నెం. 5 రాచపాలెం వద్ద ఘటన
- డ్రైవర్ నిద్రమత్తే ప్రమాదానికి కారణమా...!
- చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలింపు

2

# సునీల్ కుమార్ లోకల్ నువ్వు నాన్ లోకల్



**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** సునీల్ కుమార్ ఎప్పుడు లోకల్ నా మీద పోటీపడే అర్హత నీకు లేదు నేను కష్టపడి పైకి వచ్చిన వాడిని పార్టీలు మారింది తల్లి లాంటి కాంగ్రెస్ పార్టీ ద్రోహం చేసింది నువ్వని నువ్వు లోకల్ నాన్ లోకల్ గురించి మాట్లాడే అర్హత లేదని,నువ్వు లోకలో నేను లోకలో రేపు ప్రజాక్షేత్రంలో ప్రజలే తేలుస్తారని ప్రజలే మీకు బుద్ధి చెబుతారని గెలిచేది తెలుగుదేశం ప్రభుత్వమేనని అభివృద్ధి జరిగిందంటే అది మా ప్రభుత్వంలోనని అని మీరు ఓటమి భయంతోనే దిగజారుడు వ్యాఖ్యలు చేస్తున్నారని ఇవి సరికావని నేను పుట్టింది పెరిగింది గూడూరులోనే గూడూరులో ఉన్న వాళ్ళని ఎవరిని అడిగిన సునీల్ లోకల్ అని చెబుతారని.మీలాంటి టూరిస్టులు వస్తుంటారు పోతుంటారు అని. బట్ సునీల్ లోకల్ అంటూ గూడూరు తేదేపా ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ఎమ్మెల్సీ మేరీగా మురళీధర్ పై మండిపడ్డారు. గురువారం గూడూరు నియోజకవర్గం నాయకులు కార్యకర్తలతో పార్టీ కార్యాలయం నందు నియోజకవర్గం విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు.మీడియాతో మాట్లాడుతూ.బాబు గారి సూపర్ 6 పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లాలని అన్నారు.బాబు ప్రకటించిన మొదటి లిస్ట్ లో నా పేరు వచ్చింది అంటే అది మీ అందరి సహకారమే అని అన్నారు. రేపు 7 వ తేదీన నియోజకవర్గంలో జరిగే శంఖారావం కార్యక్రమం ను జయప్రదం చేయాలని అన్నారు. కొందరు నేను లోకల్ కాదు అని మాట్లాడటం విడ్డురం గా ఉంది అన్నారు.పోటీచేయాలి అనుకున్నపుడు చేసే విమర్శలలో నిజాలు అయుండాలి, ఏది పడితే అది మాట్లాడకూడదు.రేపు జరిగే ఎన్నికలో ప్రజలు తీర్పు ఇస్తారు ఎవరు లోకలో , నాన్ లోకలో.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు శీలం కిరణ్ కుమార్, నెలబల్లి భాస్కర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు పులిమి శ్రీనివాసరావు, కొండూరు వెంకటేశ్వర్లు రాజు,మద్దాలి సర్వోత్తమ రెడ్డి,కిషోర్ నాయుడు జిల్లా కమిటీ సభ్యులు, మండల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

22 23 24

నియంత పాలనకు ప్రజలే బుద్ధి చెబుతారు
గూడూరు తేదేపా ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పాశిం సునీల్ కుమార్
యువతకు భవిష్యత్తు తెదేపా తోనే
50మంది యువత టిడిపి లో చేరిక
కందువా కప్పి ఆహ్వానించిన పాశిం సునీల్ కుమార్
గూడూరు తేదేపా లో ఊపందుకున్న చేరికలు

గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్)
గూడూరు తెలుగుదేశం పార్టీలో చేరికలు ఊపందికున్నాయి. రాష్ట్రాన్ని గాడిన పెట్టాలన్నా.. అన్ని వర్గాలకు సమానంగా సంక్షేమ ఫలాలు అందివ్వాలన్నా తిరిగి చంద్రబాబు సీఎం కావాలని మాజీ ఎమ్మెల్యే గూడూరు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పాశిం సునీల్ కుమార్ అన్నారు. కక్ష సాధింపులే లక్ష్యంగా పెట్టుకుని పాలిస్తున్న వైసీపీ ప్రభుత్వం కొన్ని నెలల్లో కనుమరుగవుతుందని రాష్ట్రంలోని యువత భవి ష్యత్తు నారా లోకేశ్ బాబు తో, రాష్ట్ర ప్రజల భవిష్య త్తు చంద్రబాబు నాయు డు,జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తోనే సాధ్యమని ఆయన అన్నారు. గూడూరు పట్టణం జీఎస్ రాయులు, ఎస్ ఆర్ ఏ టాకీస్, బిసి కాలని ప్రాంతం నుండి యువతను, నాయకులు ఎండి.అబ్దుల్ రహీమ్, పూడి సురేష్, నాని, సువార్త, మహేష్ ఆధ్వర్యంలో 50 మంది యువతను తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. గురువారం పార్టీ కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పాశిం సునీల్ వారికి పార్టీలోకి ఆహ్వానించి కండువా కప్పి స్వాగతం పలుకుతూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ అధికారం చేపట్టి అందరిని మోసం చేసింది ఈ ప్రభుత్వంయువతకు ఉద్యోగ క్యాలండర్ విడుదల చేస్తామని మోసపు మాటలు చెప్పింది.యువత ఉద్యోగాలు లేక రోడ్ల పై తిరుగుతున్నారు.కావున యువతకు మంచి భవిషత్తు కావాలంటే చంద్రబాబు నాయుడు అధికారంలోకి రావాలని ఈ రోజు మీరంతా చేరడం చాలా సంతోషంగా ఉంది అని అన్నారు.ఈ సైకో ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో భూగర్భంలో కలుపుతామని, ప్రజలంతా



ముక్తకంఠంతో చెబుతున్నా రన్నారు. ఈ కార్యక్రమంలో లోకేష్, ఎస్కే.ఆషిక్, అల్తాఫ్, దేవనబోయిన సంపత్ కుమార్, కమలగిరి వెంకటేష్,భాషిత్, రూపేష్, ప్రేమ్ కుమార్, వెంకీ, వేణు, ధనుష్, చరణ్ తేజ తదితరులను కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పులిమి శ్రీనివాసరావు,రూరల్ మండల పార్టీ అధ్యక్షులు కొండూరు వెంకటేశ్వర్లు రాజు,జిల్లా అధికార ప్రతినిధి బిల్లు చెంచురామయ్య, దువ్వూరు రవీంద్ర రెడ్డి,తక్కిళ్లపాటి చంద్రమౌళి, పెప్పళ్ల అమరయ్య నాయుడు,రాష్ట్ర టిఎన్ఎస్ఎఫ్ సభ్యులు ఆసనాపురం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.





ప్రజాప్రశ్న
శుక్రవారం 1 మార్చి 2024

# జెండా సభను చూసి తాడేపల్లి ప్యాలెస్ దద్దరిల్లింది





- రాబోయే ఎన్నికలు రాష్ట్రానికి అత్యంత కీలకం.
- రాష్ట్ర పునర్నిర్మాణానికి ప్రజలు చేతులు కలపాలి.
- రాష్ట్రాన్ని ఎలా అభివృద్ధి చేయాలనే బ్లూ ప్రింట్ టిడిపి దగ్గర ఉంది.

నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు.

- షేక్. అబ్దుల్ అజీజ్

**నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) :** నెల్లూరు నగరం 51 డివిజన్లోని తానే వారి వీధిలో నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా ఆయన ఇంటింటికి తిరిగి నారాయణను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ. నిన్న జరిగిన టిడిపి జనసేన తాడేపల్లిగూడెం సభను చూసి తాడేపల్లి ప్యాలెస్ దద్దరిల్లిందని, వైసీపీ దొంగలకు వ్యతిరేకంగా టీడీపీ జనసేన పోరాడుతున్నాయని అన్నారు. రాబోయే ఎన్నికలు రాష్ట్రానికి అత్యంత కీలకమని టిడిపి జనసేన చేతులు కలిపితే వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాదని ఐదు కోట్ల రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసమని అన్నారు. ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రజలు పెట్టుకున్న కూటమి ఇది అని, జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని విధ్వంసం లోకి తీసుకెళ్లారని రాష్ట్ర నిర్మాణానికి ప్రజలు చేతులు కలపాలని పిలుపునిచ్చారు. జగన్మోహన్ రెడ్డి పేదలకు అన్నం పెట్టి అన్న క్యాంటీన్లను మూయించారని, ప్రజా ప్రయోజనాల కోసం టీడీపీ సూపర్ సిక్స్ ను ప్రవేశపెట్టిందని, రాష్ట్రాన్ని ఎలా అభివృద్ధి చేయాలని బ్లూ ప్రింట్ టిడిపి దగ్గర ఉందని అని అన్నారు. కార్యక్రమంలో మీదూరి ప్రశాంత్ కుమార్, కమతం ప్రశాంత్ కుమార్, అరవ రాజేష్, బండి ప్రేమ్ కుమార్, మీదూరి అశోక్, కుమార్ మంగళం తదితరులు పాల్గొన్నారు.



## తిరుపతి కాంగ్రెస్ బహిరంగ సభను విజయవంతం చేయండి

**శ్రీకాళహస్తి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన హామీ అనే పేరుతో భారీ బహిరంగ సభను తిరుపతిలోని తారకరామా స్టేడియంలో శుక్రవారం మధ్యాహ్నం మూడు గంటలకు భారీ బహిరంగ సభను నిర్వహించడం జరుగుతుంది. ఈ సభకు షర్మిలా రెడ్డి, సచిన్ పైలెట్ హాజరవుతారు కాబట్టి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరి అన్ని వర్గాల ప్రజలు సభకు హాజరై జయప్రదం చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్. ఎస్. బత్తైయ్య నాయుడు కోరారు. ఈ కార్యక్రమంలోబీ బివి శేఖర్, వెంకట ముని, శివయ్య, నాగూర్ అయ్యా, గోపి, ఎల్లయ్య, శ్రీనివాసులు, రమణయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# 2న నెల్లూరుకు చంద్రబాబు రాక

**నెల్లూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** మంచితనానికి మారుపేరు, హుందాగా రాజకీయాలు చేసే వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి లాంటి వారే వైసీపీలో ఇమడలేకపోయారంటే... ఆ పార్టీ వ్యవహారశైలీ, జగన్‌మోహన్‌రెడ్డి తీరేంటో ప్రజలు అర్థం చేసుకోవాలని మాజీ మంత్రి, టీడీపీ సిటీ ఎమ్మెల్యే డాక్టర్ పొంగూరు నారాయణ అన్నారు. మార్చి 2న శనివారం టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు నెల్లూరుకు రానున్న నేపథ్యంలో గురువారం నెల్లూరు వీపీఆర్ కన్వెన్షన్ సెంటర్ లో టీడీపీ అగ్రనేతలు మీడియా సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. ఈ మీడియా సమావేశంలో మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణతో పాటు టీడీపీ జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, ముఖ్యనేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ రాజ్య సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఉన్నతమైన రాజకీయాలు చేసే వ్యక్తి అని అన్నారు. అయితే వైసీపీ అరాచక, నియంతృత్వధోరణితో వ్యవహరిస్తూ పార్టీ శ్రేణులకు గౌరవం ఇవ్వకపోవడంతో పలువురు బయటకు వచ్చేస్తున్నారని తెలిపారు. ఈ క్రమంలోనే వీపీఆర్ సైతం ఆ పార్టీలో గౌరవం దక్కలేదని రాజీనామా చేశారన్నారు. అయితే చంద్రబాబు ఆదేశాల మేరకు తామంతా టీడీపీలోకి ఆహ్వానించడంతో మార్చి 2న వేమిరెడ్డి చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరనున్నారని చెప్పారు. వీపీఆర్‌తో పాటు నెల్లూరు జిల్లా వ్యాప్తంగా సర్పంచ్ లు, కార్పొరేటర్లు, డిప్యూటీ మేయర్ లు, మండల, జిల్లా స్థాయిలో వేలాది మంది టీడీపీలో చెరబోతున్నారని తెలియజేశారు. కార్యకర్తల సంక్షేమాన్ని ఆలోచించే చంద్రబాబు వారందరి కోసం నెల్లూరుకు రానున్నట్లు చెప్పారు. టీడీపీలో చేరేవారందరికీ ఆహ్వానం పలుకుతున్నామని, టీడీపీ శ్రేణులంతా పాల్గొని జయప్రదం చేయాలని నారాయణ కోరారు. అనంతరం టీడీపీ జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు మార్చి 2వ తేదీన నెల్లూరుకు రానున్నారని చెప్పారు. గౌరవప్రదమైన రాజకీయాలు చేసే వ్యక్తి రాజ్యసభసభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అని అన్నారు. జగన్‌కు అత్యంత సన్నితులైన వీపీఆర్‌నే గౌరవించకపోవడం బాధాకరమని తెలిపారు. వైసీపీలో అణచివేతకు గురైన వేమిరెడ్డి ఆ పార్టీ నుండి బయటకు వచ్చారన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రజలనే కాదు తన వెంట నడిచే నాయకులను సైతం మోసం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఈ క్రమంలో చంద్రబాబు ఆదేశాల మేరకు వేమిరెడ్డిని టీడీపీలోకి ఆహ్వానించామని, అందుకు ఆయన సముకత వ్యక్తం చేశారన్నారు. ఈ క్రమంలో మార్చి 2న అధినేత చంద్రబాబు సమక్షం లో విపీఆర్ తొ పాటు వేల మంది అభిమానులు, జడ్పిటిసిలు, ఎంపిటిసిలు, కార్పొరేటర్లు, వైసిపీ నాయకులు టీడీపీలో చేరుతున్నారన్నారు. జిల్లాలో టీడీపీ బలోపేతమయ్యేందుకు ఇది శుభపరిణామమని సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డితో కలిసి వారు సభా వేదిక స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అధికసంఖ్యలో టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

# అయ్యో.. ఘోరం



**ఓజిలి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** ఓజిలి మండలం ఐదో నెంబర్ జాతీయ రహదారిపై రాచపాలెం సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. 5వ నంబర్ జాతీయ రహదారిపై రాచపాలెం రోడ్డు వద్ద లారీ వ్యాన్ ఢీకొన్న సంఘటనలో ఒకరు మృతి చెందగా ,9మందికి తీవ్ర గాయాలయ్యాయి. గురువారం ఉదయం లారీలో వరి కోత యంత్రంతో నాయుడుపేట వైపు నుంచి నెల్లూరు వైపుకు వెళుతుండగా అతివేగంతో డ్రైవర్ నిద్రమత్తులో డివైడర్లను ఎక్కించగా అదుపుతప్పి వ్యాన్ ఢీకొంది . అందులో ప్రయాణిస్తున్న అల్లూరుకు చెందిన వినోద్ అనే వ్యక్తి మృతి చెందగా. 9 మందికి తీవ్ర గాయాలయ్యాయి. వీరిని చికిత్స నిమిత్తం గూడూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కొందరు పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం నెల్లూరులోని ప్రభుత్వఆసుపత్రికి తరలించారు . ఓజిలి ఎస్ఐ రవిబాబు కేసు నమోదు చేసే దర్యాప్తు చేస్తున్నారు. క్షతగాత్రులు వివరాలను సేకరించి వారి బంధువులకు సమాచారం అందించినట్లు పోలీసులు తెలిపారు. గాయపడిన వారిలో వెంకటరమణమ్మ, వెంకటేశ్వర్లు రమణమ్మ, శివకుమార్, సులోచన భాగ్యమ్మ తీవ్ర గాయాలయ్యాయి. బతుకుదెరువు కోసం నెల్లూరు నుంచి క్యాటరింగ్ లో పనిచేస్తూ నాయుడుపేట ప్రవేట్ ఫంక్షన్ హాల్ లో భోజనం సరఫరా చేసేందుకు వెళుతుండగా ఈ దుర్ఘటన జరిగినట్లు తెలిపారు. విధి వెంటాడి కూలి బతుకుల మీద ప్రతాపం చూపడంపై బంధువులు రోదనలతో కన్నీటి పరవంతమయ్యారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఉయ్యాల ప్రవీణ్‌ను కలసిన టిడిపి అభ్యర్థి నెలవల విజయశ్రీ

**నాయుడుపేట ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** జనసేన పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జి ఉయ్యాల ప్రవీణ్ ను సూళ్లూరుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి నెలవల విజయశ్రీ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విజయశ్రీ..ప్రవీణ్ కు శాలువా కప్పి సన్మానించారు. అనంతరం ఆమె తన గెలుపుకు సహకరించి, కృషి చేయాలని ఉయ్యాల ప్రవీణ్ ను కోరారు. ఆమె వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు నెలవల రాజేష్, బాబు,చెందేటి సుజాత తదితరులు ఉన్నారు.



ప్రజాప్రశ్న
శుక్రవారం 1 మార్చి 2024

# శ్రీనివాసా.. గోవిందా.!



**తిరుపతి బ్యూరో (ప్రశ్న న్యూస్) :** శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో గురువారం ఉదయం 8.40 నుండి 9 గంటల మధ్య మీనలగ్నంలో ధ్వజారోహణ ఘట్టంతో బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. వేదపండితుల మంత్రోచ్ఛారణలు, మంగళవాయిద్యాలు, భక్తుల గోవింద నామస్మరణ నడుమ ఈ కార్యక్రమం శాస్త్రోక్తంగా జరిగింది. అంతకుముందు ఉదయం 6.30 నుండి 8.30 గంటల వరకు స్వామివారి తిరుచ్చి ఉత్సవం నిర్వహించారు. ఈ ఉత్సవం ద్వారా తన బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను స్వామివారు ఒకమారు ముందుగా పర్యవేక్షిస్తారు. అనంతరం అర్చకులు విష్వక్సేన ఆరాధన, వాస్తుహోమం, గరుడ లింగహోమం, గరుడ ప్రతిష్ఠ, రక్షా బంధనం చేపట్టారు. మీన లగ్నంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి సమక్షంలో ధ్వజారోహణం నిర్వహించారు. ఇందులో వైఖానస శాస్త్రోక్తంగా గరుత్మంతుణ్ణి కొత్త వస్త్రంపై లిఖించి, పూజలు చేసి, ధ్వజస్తంభంపై ప్రతిష్ఠించారు. 18 గణాలను, ముక్కోటి దేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించడం దీని లక్ష్యం. కంకణబట్టార్ శ్రీ శేషాచార్యులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

## బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు : జేఈవో వీరబ్రహ్మం

కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో జెఈవో వీరబ్రహ్మం మాట్లాడుతూ ఈ గురువారం నుండి మార్చి 8వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహిస్తామన్నారు. స్వామివారి బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తుల కోసం విస్తృతంగా ఏర్పాట్లు చేపట్టామన్నారు. శ్రీనివాసమంగాపురంలో తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదాలను స్వామివారి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా మార్చి 4న గరుడసేవ, మార్చి 5న స్వర్ణరథోత్సవం, మార్చి 7న రథోత్సవం, మార్చి 8న చక్రస్నానం జరుగనున్నట్టు తెలిపారు. ప్రతిరోజూ ఉదయం 8 నుండి 9 గంటల వరకు, తిరిగి రాత్రి 7 నుండి 8 గంటల వరకు వాహనసేవలు వైభవంగా నిర్వహించనున్నట్లు వివరించారు.

## రెండు గొడుగులు విరాళం

తమిళనాడులోని తిరునిన్రవూరుకు చెందిన శ్రీమద్ రామానుజ కైంకర్య ట్రస్టు ప్రతినిధులు రెండు గొడుగులను కానుకగా అందించారు. ఈ గొడుగులను ఆలయం వద్ద జేఈవో వీరబ్రహ్మంకు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేకాధికారి, సిపిఆర్వో డా.టి.రవి, ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో వరలక్ష్మి, వైఖానస ఆగమ సలహాదారులు మోహన రంగాచార్యులు, ఏఈవో గోపినాథ్, సూపరింటెండెంట్ వెంకటస్వామి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి, ఆలయ అర్చకులు బాలాజి రంగాచార్యులు, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## పెద్ద'శేష వాహనంపై వైకుంఠ నాథుడు

శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో మొదటిరోజు గురువారం రాత్రి 7 నుండి 8 గంటల వరకు పెద్ద వాహనంపై శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారు పరమపద వైకుంఠ నాథుడి అలంకారంలో కటాక్షించారు. అశ్వాలు, వృషభాలు, గజాలు ముందు కదులుతుండగా మంగళవాయిద్యాలు, భక్తుల కోలాటాలు, చెక్కభజనల నడుమ స్వామి అమ్మవార్ల ఆలయ నాలుగు మాడ వీధుల్లో భక్తులకు దివ్య దర్శనమిచ్చారు. అడుగడుగునా భక్తులు కొబ్బరికాయలు, కర్పూర హారతులు సమర్పించి స్వామివారిని సేవించుకున్నారు. వాహనసేవలో ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈఓ గోపీనాథ్, టీటీడీ ఆగమ సలహాదారు మోహన రంగాచార్యులు, ఆలయ అర్చకులు బాలాజీ రంగాచార్యులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి, భక్తులు అధిక సంఖ్యలో ఉన్నారు.

# తెలుగుదేశం పార్టీలోకి కనుమూరి హరిశ్చంద్రారెడ్డి

- మార్చి 2వ తేదీ వి పి ఆర్ తో కలిసి చంద్రబాబు సమక్షంలో టిడిపి లో చేరనున్న హరిశ్చంద్రారెడ్డి
- గూడూరు లో చరవేగంగా మారుతున్న రాజకీయాలు
- 2019లో వైసీపీ విజయం కోసం శ్రమించిన హరిశ్చంద్రారెడ్డి
- వేమిరెడ్డి పిలుపుతో టిడిపి గూటికి హరిశ్చంద్రారెడ్డి
- -హరిశ్చంద్రారెడ్డి బాటలో గూడూరు లో వైసీపీ పెద్దలు కూడ టిడిపి చేరేందుకు రంగం సిద్ధం



**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** వైసీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, గూడూరు శ్రీమంతుడుకనుమూరుహరిశ్చంద్రారెడ్డి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి గుడబై చెప్పి తెలుగుదేశంపార్టీలో చేరనున్నారు.గురువారం హరిశ్చంద్రారెడ్డి వైసీపీ కి షాక్ ఇస్తూనెల్లూరు లోని రాజ్యసభ సభ్యులువేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి నీ కలిసి ఆయనకు మద్దతు తెలిపారు. ముందుగా వి.పి. ఆర్ ని శాలువాతో సత్కరించి పుష్ప గుచ్ఛం అందజేశారు.అనంతరం వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి హరిశ్చంద్రారెడ్డి కొద్దీ సేపు సుధీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా హరిశ్చంద్రారెడ్డి మాట్లాడుతూ 2019లో వైసీపీ విజయం కోసం శ్రమించాను. కానీ పార్టీలో తగిన ప్రాధాన్యత ఇవ్వక పోవడం తో పార్టీలో క్రియశిలకంగా ఉన్నట్లుతెలిపారు. ఇప్పుడు రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పిలుపు మేరకు తెలుగుదేశం పార్టీలో మార్చి 2 వ తేదిన మాజీ సియం చంద్రబాబు సమక్షంలో టిడిపి లో చేరుతున్నట్లు ప్రకటించారు.హరిశ్చంద్రారెడ్డి వైసీపీ నీ విడటం తో గూడూరు చరవేగంగా రాజకీయాలు మారనున్నాయి.హరిశ్చంద్రారెడ్డితో పాటు త్వరలో గూడూరు లో సీనియర్ వైసీపీ నేత వర్గం కూడ టిడిపి లో చేరుతున్నట్లు సమాచారం. వైసీపీ నుండి వలసలు ఎక్కువతున్న కట్టడి చేసే నాయుకులు లేకపోవడం గమనార్హం.

# వైసీపీ పాలనపై కన్నెర్ర చేసిన మహిళలు




- నెల్లూరులో ఎన్నడూలేనివిధంగా నల్లచీరలు ధరించి నిరసన
- ఫ్లకార్డులు చేతబట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు : మాజీ మంత్రి
- రానున్న ఎన్నికల్లో వైసీపీ నియంతృత్వపాలకు తగిన బుద్ధి చెబుతామని ప్రతిజ్ఞ
- నగర ప్రజలను ఆలోచింపజేసిన మహిళల నిరసన ప్రదర్శన

**నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) :** నెల్లూరు నగరం టీడీపీ మహిళానేతల నిరసనలతో హోరెత్తింది. నగర చరిత్రలో ఎన్నడూలేనివిధంగా అధికసంఖ్యలో టీడీపీ మహిళానేతలు నల్లచీరలు ధరించి... పసుపుజెండా చేతబట్టి... వైసీపీ ప్రభుత్వ తీరును ఎండగడుతూ గళమెత్తారు... వైసీపీ ప్రభుత్వంలో విపరీతంగా పెరిగిన ధరలతో ప్రజలు అల్లాడుతున్నారని, ఆఖరికి చెత్త మీద కూడా పన్ను వేసిన దుర్మార్గపు తీరు సరికాదని మండిపడ్డారు. గురువారం సాయంత్రం నెల్లూరు నగరంలో మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ సూచనల మేరకు ఆయన కుమార్తె సింధూర పర్యవేక్షణలో టీడీపీ మహిళనేతలు విజయమ్మ, జానకి, శ్రీలక్ష్మి, రేవతి ఆధ్వర్యంలో మహిళలు నల్లచీరలు ధరించి భారీ ర్యాలీ చేపట్టారు. నగరంలోని గాంధీబొమ్మ సెంటర్ నుంచి ట్రంకురోడ్డు, నర్తకీసెంటర్, బోసుబొమ్మ, ఆత్మకూరుబస్టాండ్ మీదుగా స్టోన్‌హౌస్‌పేటలోని జలకన్యబొమ్మవరకు భారీ సంఖ్యలో మహిళలు నిరసన గళం విప్పారు. ఫ్లకార్డులు చేతబట్టి... ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీగా ముందుకు కదిలారు. వైసీపీ అరాచకాలు, నిత్యవసర సరుకుల ధరల పెంపు సరికాదని హితవు పలికారు. నెల్లూరు నగరంలో టీడీపీ మహిళానేతలు చేపట్టిన భారీ నిరసన ర్యాలీ ప్రజలను ఆలోచింపజేసేలా సాగింది. రాష్ట్రంలో ఎన్నడూలేనివిధంగా వైసీపీపాలనలో నిత్యావసర సరకుల ధరల పెరుగుదలపై తో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారంటూ తెలుగు మహిళలు వినూత్నంగా నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ పొంగూరు నారాయణ కుమార్తె డాక్టర్ సింధూర మాట్లాడుతూ వైసీపీ ప్రజావ్యతిరేకపాలనకు నిరసనగా టీడీపీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా మహిళలు నల్లచీరలు ధరించి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. అందులో భాగంగా నెల్లూరు పురవీధుల్లో మునుపెన్నడు లేనివిధంగా మహిళలు నల్లచీరలు ధరించి ప్రభుత్వతీరుకు నిరసన తెలపడం చూస్తుంటే ప్రజల్లో ఉన్న వ్యతిరేకత ఇట్టే అర్థమవుతుందని తెలిపారు. వైసీపీ పాలనలో నిత్యవసర సరుకులు, కరెంట్ బిల్లులు, ఆర్టీసీ చార్జీలు, గ్యాస్ రేట్లను విపరీతంగా పెంచేసి ప్రజల నడ్డివిరిచారని మండిపడ్డారు. ఆఖరికి పాలన చేతగాక ప్రజలపై చెత్తపన్ను వేసిన దుర్మార్గపు ప్రభుత్వం ఇదేనన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో చేసిన అభివృద్ధి అంటూ ఏదీలేదంటూ ఎద్దేవాచేశారు. నియంతృత్వపాలనకు చెక్ పెట్టేవిధంగా త్వరలో రానున్న ఎన్నికల్లో టీడీపీ ప్రభుత్వాన్ని గెలిపించుకునేలా సైకిల్ గుర్తుకు ఓటేసి నెల్లూరు సిటీలో డాక్టర్ నారాయణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. రాష్ట్రాభివృద్ధి జరగా లంటే చంద్రబాబుతోనే సాధ్యమవుతుందని తెలియజేశారు. అనంతరం నగర టీడీపీ మహిళ నేతలు రేవతి, విజయమ్మ, జానకి, శ్రీలక్ష్మి మాట్లాడుతూ వైసీపీ పాలనపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న వైసీపీకి తగిన బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందన్నారు. నెల్లూరులో వైసీపీ ప్రజాప్రతినిధి చేసిన అభివృద్ధి అంటూ ఏమీ లేదని దుయ్యబట్టారు. నారాయణ చేసిన అభివృద్ధే ఎక్కడ చూసినా ఇప్పటికీ కనిపిస్తుందని చెప్పారు. నిత్యవసర ధరలు, కరెంట్ బిల్లులు, ఆర్టీసీ ఛార్జీలు, గ్యాస్ రేట్లను పెంచేసి తీవ్ర అవస్థకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నియంతపాలనకు స్వస్తి పలికి... ప్రజానేత చంద్రబాబును గెలిపించుకునేలా ప్రజలంతా సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికసంఖ్యలో టీడీపీ మహిళానేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.





ప్రజాప్రశ్న శుక్రవారం 1 మార్చి 2024

# బ్రహ్మోత్సవాలలో భక్తులకు అధిక ప్రాధాన్యత



- ఏ ఒక్క బాల్య వివాహం కూడా జరగరాదు
- పర్యావరణ హితంగా ప్లాస్టిక్ రహిత బ్రహ్మోత్సవాలు నిర్వహించాలి
- జిల్లా కలెక్టర్ డా జి. లక్ష్మీ శ
- అన్నదానంలో భక్తులతో పాటు భోజనం చేసిన కలెక్టర్
- బ్రహ్మోత్సవంలో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు
- జిల్లా ఎస్.పి మలిక గర్గ్.
- బ్రహ్మోత్సవాల విజయవంతానికి సమన్వయంతో కృషి చేద్దాం..
- ఆలయ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు

**శ్రీకాళహస్తి ప్రతినిధి( ప్రశ్న న్యూస్) :** సామాన్య భక్తులకు ప్రాధాన్యతగా, మహాశివరాత్రి, రథోత్సవం, కళ్యాణం , గిరి ప్రదక్షిణ రోజుల్లో భక్తులు అధికంగా రానున్న సందర్భంగా ఏర్పాట్లు పకడ్బందీగా వుండాలని, పర్యావరణ హితంగా ప్లాస్టిక్ రహిత బ్రహ్మోత్సవాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీ శ పేర్కొన్నారు. దేవస్థానం పాలక మండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించాలని, బ్రహ్మోత్సవాలలో వివిధ అవసరాలను వివరించి అధికారులకు ప్రత్యేక సూచనలు ఇవ్వాలని కలెక్టర్ ను కోరారు. ఆలయ స్వామినాథ్ గురుకుల్ ఆలయ సాంప్రదాయాలను వివరించారు. గురువారం ఉదయం స్థానిక శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలోని త్రినేత్ర అతిథి గృహములో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు %--% 2024 నిర్వహణపై వివిధ శాఖల సమన్వయ సమావేశంలో జిల్లా కలెక్టర్ , ఎస్.పి మలిక గర్గ్, వారు ఆలయ చైర్మన్, ట్రైనీ ఎస్పీ పాటిల్ దేవ్ రాజ్ మనీష్, కార్యనిర్వహణ అధికారి నాగేశ్వర్ రావు ,ఆర్డీఓ శ్రీకాళహస్తి రవిశంకర్ రెడ్డి, పాలక మండలి సభ్యులతో కలసి జిల్లా అధికారులతో సమీక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మన భారతీయ సంస్కృతిలో బ్రహ్మోత్సవాల నిర్వహణకు ఎంతో ప్రాధాన్యత ఉందని, మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు - 2024 ను పకడ్బందీగా సమన్వయంతో నిర్వహించాలని, సాధారణ భక్తులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, గత బ్రహ్మోత్సవాల అనుభవాలను, ఎదుర్కొన్న ఇబ్బందులు గుర్తించి వాటిని అధిగమించి ఘనంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. మునిసిపల్ శాఖ వారు సమన్వయంతో పూర్తిస్థాయిలో నగరం, ఆలయ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, త్రాగునీరు , దోమల నివారణకు ఫాగింగ్ చేపట్టాలని అన్నారు. పోలీస్ శాఖ ఎలాంటి చిన్నపాటి సంఘటనలు జరుగకుండా బందోబస్తు ఏర్పాటు, భక్తులకు భద్రత , పార్కింగ్, వాహనాల మళ్లింపు వంటివి చూడాలని అన్నారు. ప్రతి చోటా సూచిక బోర్డులు ఏర్పాటు చేయగలిగితే భక్తులకు సమాచారం పూర్తిగా తెలుస్తుంది. అన్నదానం వంటివి సూచించిన ప్రదేశాల్లో మాత్రమే ఏర్పాటు కావాలని అన్నారు. రెవెన్యూ యంత్రాంగం ప్రోటోకాల్ , పోలీస్ తదితర సంబంధిత శాఖల సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలి అన్నారు. బాల్య వివాహాలు జరగకుండా ఐసిడిఎస్, పోలీస్ ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు.లింగోద్భవం మహాశివరాత్రి కి ప్రత్యేక బందోబస్తు, భద్రత ముఖ్యమని అన్నారు. మెడికల్ క్యాంపు లు, 108 అందుబాటులో వుండాలని అన్నారు. ఆర్టిసి బస్సులు భక్తుల సౌకర్యం సరిపడా ఉండాలి, వాహనాల ఫిట్ నెస్ సర్టిఫికెట్ వుండాలి, విద్యుత్ అంతరాయం కలగరాదు అన్నారు. కమాండ్ కంట్రోల్ లో అన్ని శాఖల అధికారులు వుండాలని అందిన సమాచారానికి సత్వరమే స్పందించి వెంటనే పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అన్నారు. ఫైర్ అధికారులు దేవాలయంలో అన్ని పరికరాలు సర్టిఫై చేయాలి అన్నారు. సెల్ ఫోను సిగ్నల్ లు సరిపడా ఉండేలా సంబంధిత నెట్వర్క్ ల స్ట్రెంత్ పెంచేలా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. ఎకో ఫ్రెండ్లీ (పర్యావరణ హితం) పండుగ గా బ్రహ్మోత్సవాలు జరగాలి అని, ప్లాస్టిక్ వాడకం ఉండరాదు అని, ఫ్లెక్సీలు నియంత్రించాలని, ప్లాస్టిక్ పై అధికారులు ఎన్ఫోర్స్ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇందుకొరకు అన్ని వర్గాల వారు సహకరించాలి అని కోరారు. స్వీప్ ఓటర్ అవేర్నెస్ స్టాల్, దిశా స్టాల్, ఆరోగ్యశ్రీ కౌంటర్, మాతా శిశు సంరక్షణ సలహా కేంద్రం తదితరములు ఉండాలని సూచించారు. ఆర్టీసీ బస్సుల్లో వైద్య సిబ్బందికి సంబంధించిన ఒక ఎఎన్ఎం మందులు, ఓఆర్ఎస్ అందుబాటులో ఉంచుకోవాలి అని తెలిపారు. జిల్లా ఎస్పి మాట్లాడుతూ నిర్దేశించిన ప్రదేశాల్లో వాహనాల పార్కింగ్ జరగాలి , ఆలయ సిబ్బంది, అధికారులకు గుర్తింపు కార్డులు లేదా పాస్ వుండాలి, లేకుంటే అనుమతి వుండదు అని అన్నారు. కమాండ్ కంట్రోల్, అవసరమైన చోటల్లా సి.సి కెమెరాలు ఏర్పాటు ఉండాలని అన్నారు. స్విమ్మర్స్ అవసరం ఉంటుందని తెలిపారు. సమావేశ అనంతరం కలెక్టర్ శ్రీ కాళహస్తీశ్వర స్వామి, జ్ఞాన ప్రసూనాంబ దేవి ని దర్శించుకుని, ఆలయ ప్రాంగణంలో క్యూ లైన్లు తదితరాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం అన్నదానంలో చైర్మన్, ఈఓ తదితరులతో, భక్తులతో కలిసి కలెక్టర్ భోజనం చేశారు. ఈ సమన్వయ సమావేశంలో పాలకమండలి సభ్యులు, ప్రత్యేక ఆహ్వానితులు, పోలీస్ అధికారులు అదనపు ఎస్పీ లు రాజేంద్ర, కుల శేఖర్, విమల కుమారి, డిఎస్పీ ఉమా మహేశ్వర రెడ్డి, జిల్లా అధికారులు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.



## సురుటుపల్లి ఆలయంలో బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**సత్యవేడు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** తిరుపతి జిల్లా సత్యవేడు నియోజక వర్గం నాగలాపురం మండలం సురుటుపల్లి శ్రీపల్లికొండేశ్వరస్వామి ఆలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవ వేడుకలు గురువారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ ఏవీఎం బాలాజీ రెడ్డి ఆధ్వర్యంలో కార్య నిర్వహణాధికారి కోటిరామచంద్రారెడ్డి పర్యవేక్షణలో 11 రోజులపాటు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు భక్తులకు వీనుల విందుగా నిర్వహించనున్నారు.ఇందులో భాగంగానే తొలిరోజు గురువారం ఉదయం 7 గంటలకు ఆలయ చైర్మన్ బాలాజీ రెడ్డి,కార్యనిర్వహణ అధికారి కోటి రామచంద్ర రెడ్డి పర్యవేక్షణలో ఆలయ అర్చకుడు కార్తికేసన్ బృందం గ్రామదేవత పొన్నెమ్మకు విశేషాలంకరణ అభిషేకం నిర్వహించారు.తదనంతరం మహా సంకల్పం,మహా దీపారాధన జరిగింది.ఉదయం 9 గంటలకు శ్రీ విఘ్నేశ్వరస్వామి వారికి అభిషేకం,సాయంత్రం నాలుగు గంటలకు వాస్తుశాంతి,అంకురార్పణం ప్రక్రియలను జరిపారు.రాత్రి 7 గంటలకు మూషిక వాహనంపై గ్రామ దేవత పొన్నెమ్మ మాడ వీధుల గుండా ఊరేగింపు జరగనుంది.కాగా 11 రోజులు పాటు కొనసాగనున్న బ్రహ్మోత్సవ వేడుకల్లో మార్చి 1వ తేదీన ఉత్సవమూర్తులు పల్లకి వాహనంపై ఊరేగనున్నారు.మార్చి రెండవ తేదీన చంద్రప్రభ వాహనం,మూడవ తేదీన కామదేను వాహనం, నాలుగవ తేదీన భూత వాహనం,ఐదవ తేదీన అధికారనంది వాహనం, ఆరవ తేదీన గజవాహనం,ఏడవ తేదీన అశ్వ వాహనం,8వ తేదీన వృషభ వాహనం,9వ తేదీన కల్పవృక్ష వాహనం,పదవ తేదీన రావణబ్రహ్మ వాహనంపై ఉత్సవ మూర్తుల ఊరేగింపు నిర్వహించనున్నారు.



# దేశం అభివృద్ధి చెందాలంటే బిజెపిని గెలిపించాలి



- ప్రజా సంక్షేమమే ప్రధాన నరేంద్ర మోడీ లక్ష్యం
- ప్రజా పోరు యాత్రలో అర్బన్ మండల అధ్యక్షుడు బాలకృష్ణ నాయుడు

**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** భారతదేశంలో స్వాతంత్రం వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు చేయని అభివృద్ధి ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలోనే సాధ్యమైందని బిజెపి గూడూరు అర్బన్ మండల పార్టీ అధ్యక్షులు బాలకృష్ణ నాయుడు పేర్కొన్నారు.గురువారం కేంద్రం రూపొందించిన పథకాలను ప్రజల కు వివరించేందుకు చేపట్టిన ప్రజా పోరుయాత్ర అర్బన్ మండలాధ్యక్షులు అద్వీఆర్యావు గూడూరు పట్టణంలోని అన్ని వార్డుల్లో బిజెపి రాష్ట్ర,జిల్లా నాయకులతో కలిసి చేపట్టారు.ఈ యాత్రలో నాయుకులు మాట్లాడుతూ బిజెపి కేంద్ర ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా పాలన చేస్తున్నారన్నారు.దేశంలో ఆడపిల్లలు కన్న తల్లిదండ్రులకు భారం కాకుండా సుకన్య సమృద్ధి యోజనా,ఆయుష్మాన్ భవ తో ఉచిత వైద్యం,ఉచిత రేషన్,గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం,ఉజ్వల పథకం కింద మహిళలకు ఉచిత గ్యాస్,ఎలాంటి ష్యూరిటీ లేకుండా 10 లక్షల వరకు బ్యాంకు రుణాలను అందిస్తున్నారన్నారు.కేంద్ర ప్రభుత్వ పథకాలతో కూడిన కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేశారు. ఇంకా నాయకులు మాట్లాడుతూ ప్రపంచంలోనే ప్రధాని నరేంద్ర మోడీ పరిపాలన అన్ని దేశాలు అనుసరిస్తున్నాయని భారతదేశ కీర్తిని అంతర్జాతీయ స్థాయిలోకి తీసుకెళ్లిన ప్రధాని నరేంద్ర మోడీ ఒక్కరే అన్నారు.

దేశంలో మొత్తం 200ల పథకాలు ప్రవేశపెట్టిన ప్రపంచంలోనే ఏకైక ప్రధాని మన నరేంద్ర మోడీ అని పేర్కొన్నారు.ముందుగా ఉదయం కోర్ట్ సెంటర్, గాంధీ నగర్, ఇందిరమ్మ కాలనీ, రాణి పేట తదితర ప్రాంతాల్లో యాత్ర కొనసాగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కోరు కమిటీ మెంబర్ సీనియర్ బిజెపి నాయకుడు దువ్వూరు గిరిధర్ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పనబాక కోటేశ్వరావు,, ప్రజా పోరు యాత్ర అసెంబ్లీ కన్వీనర్, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ బైరప్ప , అసెంబ్లీ కో కన్వీనర్ కే నరేంద్ర , టౌన్ ఉపాధ్యక్షులు.. ఐ సురేష్ బాబు, జీవి నాయుడు, బల్లిప్రభాకర్, టౌన్ ప్రధాన కార్యదర్శి ఈరుబోయిన వెంకటేష్ యాదవ్ , ప్రజపోరు యాత్ర కో కన్వీనర్ గాలి ప్రకాష్ నాయుడు, టౌన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు వేమా బాలమణి, కే భార్గవ్, జానకిరామ్ పేట బూతు అధ్యక్షులు వాసు నాయుడు , బిజెపి నాయుకులు,కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాప్రశ్న
శుక్రవారం 1 మార్చి 2024

# మా కార్యకర్తల జోలికొస్తే తాట తీస్తా..!





- రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి
- 23వ డివిజన్, పడారుపల్లి పసుపుమయం.
- వేలాదిమంది కార్యకర్తలతో కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరిన వైసీపీ ముఖ్యనేత పాముూరు సుధాకర్ రెడ్డి, అబ్బు వెంకట రమణ చేరిక.
- బహిరంగ సభను తలపించిన పాముూరు సుధాకర్
- నా జోలికి వస్తే సహిస్తాను గాని, నా కోసం కష్టం చేసే నాయకుల, కార్యకర్తల జోలికి వస్తే సహించను.
- వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ నాయకుల్లారా ఒళ్ళు దగ్గర పెట్టుకోండి.
- టీడీపీలో చేరేందుకు ముందుకు వస్తుంటే కొంతమంది నాయకులు బెదిరింపులకు దిగుతున్నారు.
- బెదిరింపులకు దిగితే సహించేది లేదు

**నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) :** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 23వ డివిజన్, పడారుపల్లిలో వైసీపీ ముఖ్య నేత పాముూరు సుధాకర్ రెడ్డి వారి మిత్రబృందం, అబ్బు వెంకట రమణ వారి మిత్రబృందం నేటి సాయంత్రం రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.గత 9 సంవత్సరాలుగా నిరంతరం పిలిస్తే పలికే ఎమ్మెల్యేగా ప్రజలమధ్యలోనే ఉన్నాను, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నా శక్తికి మించి కృషి చేశా. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. టీడీపీలో చేరేందుకు ముందుకు వస్తుంటే కొంతమంది వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ నాయకులు బెదిరంపులకు దిగుతున్నారు. వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ నాయకుల్లారా ఒళ్ళు దగ్గర పెట్టుకోండి. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. నా జోలికి వస్తే సహిస్తాను గాని, నా కోసం కష్టం చేసే నాయకుల, కార్యకర్తల జోలికి వస్తే సహించను. ఎప్పటికి అందరిని గుర్తుపెట్టుకుంటా. వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ నేతలను హెచ్చరించిన రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి.

పై కార్యక్రమంలో క్లస్టర్ ఇంఛార్జులు కనపర్తి గంగాధర్, జలదంకి సుధాకర్, సాబీర్ ఖాన్, కోడూరు కమలాకర్ రెడ్డి, టీడీపీ నాయకులు మేకల మధు యాదవ్, పనబాక భూలక్ష్మి, నెల్లపూడి సుధాకర్, నన్నం శ్రీనివాసులు, దేవళ్ల వెంకటేశ్వర్లు, ఎల్.పి. కృష్ణా రెడ్డి, ఉమర్ ఫారూఖ్, ఎమ్. కుమార్, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, ఇర్ల రామచంద్రయ్య, షేక్ రబ్బాని, గజ్జల వీరాచారి, కాకు మల్లికార్జున యాదవ్, పులి మహేష్, నగళ్ల బాబూజీ, పాల వెంకటరమణయ్య, వెంకటేశ్వర్లు, కత్తి శివ, బిరదవోలు వెంకట కృష్ణ, కసుమూరి వెంకయ్య, తాటిపత్రి బద్రి, కత్తి హరిబాబు, బ్రహ్మదేవి సుధీర్, రమణయ్య, కుమార్, బ్రహ్మదేవి రాగయ్య బ్రదర్స్, నూకరాజు మాల్యాద్రి రెడ్డి, బత్తిన శివ కుమార్, షేక్ సద్దాం, నయీమ్ తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన.. టిడిపి రాష్ట్ర కార్యదర్శి డా॥ మస్తాన్ యాదవ్









**వెంకటగిరి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** పలు కుటుంబాలను గురువారం టిడిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ మస్తాన్ యాదవ్ పరామర్శించారు. పలు ఉత్తరక్రియలో పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం ఆయన కుటుంబాలకు అందజేశారు. వెంకటగిరి మండలం, మొగల్లుంట గ్రామానికి చెందిన అమృతాల సంజీవయ్య,%డ% జీకేపల్లి గ్రామం హరిజనవాడకి చెందిన పోలిపాక శ్రీహరి %డ% డక్కిలి మండలం నరసనాయుడు పల్లి గ్రామానికి చెందిన పొట్టేళ్ళ శంకరమ్మ వీళ్ళందరి నివాసం నందు జరుగుతున్న ఉత్తరక్రియలో పాల్గొని చిత్రపటాలు కు పూలమాలు వేసి ఘన నివాళులర్పించారు.వీళ్ళందరి కుటుంబ సభ్యులకు తెలుగుదేశం పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని డాక్టర్ మస్తాన్ యాదవ్ తెలిపారు. ఆయన వెంట పలువురు ఉన్నారు.

## మీ బిడ్డగా ఆశీర్వదించి గెలిపించండి

- సూళ్లూరుపేట టిడిపి అభ్యర్థి నెలవల విజయశ్రీ

**పెళ్ళకూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** సూళ్లూరుపేట నియోజకవర్గ ప్రజలు తనను మీ బిడ్డగా ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించాలని సూళ్లూరుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి నెలవల విజయశ్రీ కోరారు. గురువారం నాయుడుపేట పట్టణంలోని గోమతి సెంటర్ నుండి పెళ్లకూరు వరకు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.అనంతరం తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. సూళ్లూరుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా తనను ఎన్నిక చేసిన తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు,లోకేష్, నియోజకవర్గ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.చంద్రబాబు నాయుడు సారాధ్యంలో నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. నాయకులు కార్యకర్తలు సమిష్టిగా తన గెలుపుకు కృషి చేయాలని కోరారు. మాజీ ఎంపీ, సూళ్లూరుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ అరాచక,అభివృద్ధి నిరోధక వైసిపిని ఓడించాలని పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు 2014 నుండి 2019 వరకు జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించి,తెలుగుదేశం పార్టీ అభ్యర్థి అయిన తన కుమార్తె నెలవల విజయశ్రీ ని గెలిపుకు కృషి చేయాలని కోరారు.వివిధ కార్పొరేషన్లను నిర్వీర్యం చేసి,కార్పొరేషన్ నిధులను దారి మళ్లించి,ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాల అభివృద్ధికి అడ్డుకట్ట వేసిన వైసీపీ ప్రభుత్వానికి చరమగీతం పాడాలన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. సూళ్లూరుపేట నియోజకవర్గంలోని పెళ్లకూరు మండలంలోని ప్రజలు విజయశ్రీ ఆశీర్వదించి,అత్యధిక మెజారిటీ తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు, మాజీ ఏఎంసీ చైర్మన్ శిరసనంబేటి విజయభాస్కర్ రెడ్డి, పెళ్లకూరు మండల పార్టీ అధ్యక్షులు సంచి కృష్ణయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు గూడూరు సుధీర్ రెడ్డి, అవధానం సుధీర్,చెందేటి సుజాతమ్మ, పలువురు నాయకులు పాల్గొన్నారు.

